## 1కొరింథీ. 14వ అధ్యాయములో మెలికవంటిది (ఖైయసం) వున్నదా, మౌనముగా వుండాల్సినదెవరు?

Key Term
**chiasm**
A-B-C-C-B-A

**అవున ఇక్కడ ఒక అందమైన మెలిక వున్నది.**భాషా ప్రయోగ నిర్మాణమందు, గ్రీకు అక్షరము 'ఖి', 'ఎక్స్' సమాంతరార్ధముగా వుంటుంది. (i.e. ABBA or ABCBA or ABCCBA). పౌలు కొరింథీ సంఘములో వున్న క్రమహీనతను గూర్చి కలవరమును గూర్చి తెలియచేస్తున్నాడు. 1కొరింథీ. 14:34-40లో వున్న పౌలుయొక్క నిర్మాణక్రమమును గూర్చి పరిశీలించండి.



చెయ్యి - ఎ
మోచెయ్యి - బి
భుజము - సి
భుజము - సి
మోచేయి - బి
చెయి - ఎ

| | | |
|---|---|---|
| **14:26 - ముఖ్యాంశ పరిచయం - "సమస్తం సంఘక్షేమాభివృద్ధి కొరకు"** | | |
| 14:28 - భాషలు నిశ్యబ్ధం | - | ఎ |
| 14:30 - ప్రవచనము నిశ్యబ్ధం | - | బి |
| **14:33 - ముఖ్యాంశ పునరుద్ఘరుణ - దేవుడు సమాధానమునకే కర్తగాని అల్లరికి కాడు** | | |
| 14:34 - స్త్రీలు నిశ్యబ్ధం | - | సి |
| 14:36 - స్త్రీలు మాట్లాడవచ్చు | - | సి |
| **14:37-38 - ముఖ్యాంశ పునరుద్ఘరుణ - ప్రభువు ఆజ్ఞ - తెలియకుండుట** | | |
| 14:39 - ప్రవక్తలు మాట్లాడవచ్చు | - | బి |
| 14:39 - భాషలు మాట్లాడవచ్చు | - | ఎ |
| **14:40 - ముఖ్యాంశముతో ముగింపు - 'సమస్తము క్రమముగాను మర్యాదగాను'** | | |

## పౌలు ఆరాధన క్రమమునుగూర్చి నాలుగు ముఖ్యాంశాలు ప్రస్తావించాడు

### ఆధ్యాత్మిక సవరణలో మూడు గుంపులవారిని మౌనముగా ఉండమని ఆదేశించాడు

కొరింథీలో వున్న సంఘమందు అనేక సమస్యలు వుండినవి. వాటిని ఒకొక్కటిగా పౌలు పరిష్కరిస్తూ వచ్చాడు. కొద్దిమంది తాము ఆత్మీయులమని భావిస్తూ , సంఘములో ప్రతి ఒక్కరూ ఏ విధముగానైనా మాట్లాడవచ్చనే స్వేచ్ఛను కల్పించారు. ఈ స్వేచ్ఛ గొప్ప కలవరానికి క్రమహీనతకు దారితీసింది. కాబట్టి పౌలు ఆ సమయంలో కొద్దిమంది భాషలు మాట్లాడుటలోను, ప్రవచించుటలోను, ఊరికే మాట్లాడుటలోను కొన్ని హద్దులను ఏర్పరిచాడు. అట్టివారి విషయమై పౌలు 'సిగాటో' అనే పదాన్ని వుపయోగించాడు. ఎందుకంటే వారు బహు విభేదానికి కారకులయ్యారు. కావున పౌలు ఆ మూడు గుంపులవారిని "మౌనంగా వుండమని" ఆదేశించాడు.